# BVRIT HYDERABAD

## College of Engineering for Women
## Business English Certification Award Ceremony
## 10-01-2018



### ఇంజనీరింగ్ విద్యార్థులకు..

# సాంకేతిక నైపుణ్యం అవసరం

### - తెలంగాణ నైపుణ్య అకాడమీ ఓఎస్డీ శైలజ




సమావేశంలో మాట్లాడుతున్న శైలజ




విద్యార్థినులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న శైలజ

**బాచుపల్లి, జనవరి 10 (ప్రభ న్యూస్):** ఇంజనీరింగ్ విద్యార్థులకు సాంకేతి నైపుణ్యం ఎంతో అవసరమని తెలంగాణ నైపుణ్య అకాడమీ వోఎస్డీ శైలజ అన్నారు. బాచుపల్లి బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం దివ్యాంగుల దినోత్సవం, బిజినెస్ ఇంగ్లీషు కేంబ్రిడ్జ్ సర్టిఫికేట్ బహుకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని విద్యార్థినులకు సర్టిఫికేట్లు బహూకరించారు. అనంతరం దివ్యాంగుల సహాయార్థం విద్యార్థినులు తయారు చేసిన ప్రాజెక్టులను కళాశాల యాజమాన్యం, ముఖ్య అతిథులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచం ఒక కుగ్రామం అవుతున్న ప్రస్తుత తరుణంలో మహిళలు ఆంగ్లంపై పట్టు సాధించాలని సూచించారు. విద్యార్థి దశ తరువాత ఉద్యోగానికి సిద్ధంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విద్య విధంగా మార్చవలెనని సూచించారు. బీ.వీ.ఆర్.ఐ.టీ హైదరాబాద్ మహిళా కళాశాల అందుకు అనుగుణంగా విద్యార్థినులను తీర్చిదిద్దుతుందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ నైపుణ్య అకాడమీ సీఈవో సుజీవ్ నాయర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి కల్పన కొరకు తెలంగాణ నైపుణ్య అకాడమీని ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు. ఉపాధి పొందాలంటే పలు సాంకేతిక అంశాలపైన నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. నైపుణ్యం కలవారికి ఉపాధి సులభంగా లభించునని సూచించారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. దివ్యాంగుల కొరకు సామాజిక స్పృహతో విద్యార్థినులు పలు వినూత్నమైన ప్రాజెక్టులను రూపొందించడంపై అభినందించారు. కళాశాల చైర్మన్ కే.వీ.విష్ణురాజు మాట్లాడుతూ.. తమ కళాశాలలో దివ్యాంగుల కోసం వినూత్నంగా అసిస్టివ్ టెక్నాలజీపై ప్రయోగశాళ కలదని, ఇటువంటి ప్రయోగశాల మరేఇతర కళాశాలలో లేదని స్పష్టం చేశారు. ఈ ప్రయోగశాలలో దివ్యాంగుల జీవనశైలి మెరుగు పర్చుటకు వివిధ రకాల పరికరాలు విద్యార్థినులు రూపొందిస్తారని పేర్కొన్నారు. అనంతరం కళాశాలల ప్రిన్సిపల్ కే.వీ.ఎస్. సునీత మాట్లాడుతూ.. తమ కళాశాలలో విద్యార్థినులను అన్నిరంగాల్లో ప్రోత్సహిస్తామని తెలిపారు. అందులో భాగమే ఈ కేంబ్రిడ్జి ఇంగ్లీషు కోర్సు, దివ్యాంగుల కొరకు ప్రయోగశాల అని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాభివృద్ధికి తమ కళాశాల ఎప్పుడు ఆశావాహంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శారద, దివ్యాంగుల సహాయ ప్రయోగశాల నిర్వాహకులు గురుస్వామి, ప్రియాకాంత్, వివిధ విభాగాలకు సంబందించిన అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులతో పాటు పాల్గొన్నారు.

## మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో

# దివ్యాంగుల దినోత్సవం





బాచుపల్లి, మేజర్‌న్యూస్: బాచుపల్లిలోని బివిఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో దివ్యాంగుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ నైపుణ్య అకాడమీ అధికారి, స్పెషల్ డ్యూటీ ఓఎస్డీ డాక్టర్ శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచం ఒక కుగ్రామం అవుతున్న ప్రస్తుత తరుణంలో మహిళలు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని సూచించారు. సాంకేతిక నైపుణ్యం ఇంజనీరింగ్ విద్యార్థినులకు అవసరమని, దీనివల్ల విద్యార్థి దశ తర్వాత ఉద్యోగానికి సిద్ధంగా ఉండవచ్చని తెలియజేశారు. బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా కళాశాల అందుకు అనుగుణంగా విద్యార్థినులను తీర్చిదిద్దుతున్నందుకు హర్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఏఎస్‌కె ఇన్‌చార్జ్ డాక్టర్ శారద, దివ్యాంగుల సహాయ ప్రయోగశాల నిర్వాహకుడు గురుస్వామి, ప్రియాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యం.. ఇంజనీరింగ్ విద్యార్థులకు అవసరం



విద్యార్థులకు సర్టిఫికెట్ల బహుకరణ

జగద్గిరిగుట్ట: నేటి పరిస్థితుల్లో మహిళలు ఆంగ్లంపై పట్టు సాధించాలని తెలంగాణ నైపుణ్య అకాడమీ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ ఓఎస్‌డీ డా. శైలజ అన్నారు. బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం దివ్యాంగుల దినోత్సవం, బిజినెస్ ఇంగ్లిష్ కేంబ్రిడ్జి సర్టిఫికేట్ బహుకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. శైలజ మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యం ఇంజనీరింగ్ విద్యార్థినులకు అవసరమన్నారు. దివ్యాంగుల కొరకు విద్యార్థినులు వినూత్నమైన ప్రాజెక్టులను రూపొందించారు. టాస్క్ సీఈవో సుజీవ్ నాయర్, కాలేజీ చైర్మన్ కె.వి.విష్ణురాజు, ప్రిన్సిపాల్ డా. కేవీఎస్ సునీత, టాస్క్ ఇన్‌ఛార్జి డా.శారద, ప్రయోగ శాల నిర్వాహకులు గురుస్వామి, ప్రియాకాంత్ పాల్గొన్నారు.

సాక్షి హైదరాబాద్
Thu, 11 January 2018
epaper.sakshi.com//c/25291209

# సాంకేతిక నైపుణ్యం ఇంజనీరింగ్ విద్యార్థినిలకు ఎంతో అవసరం: డాక్టర్ శైలజ

**హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త :** సాంకేతిక నైపుణ్యం నేడు ఇంజనీరింగ్ విద్యార్థినిలకు ఎంతో అవసరమని తెలంగాణ నైపుణ్య అకాడమి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారిణి డాక్టర్.శైలజ అన్నారు. బుధవారం బాచుపల్లిలో బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులకు ధృవపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ శైలజ మాట్లాడుతూ ప్రపంచము ఒక కుగ్రామం అవుతున్న ప్రస్తుత తరుణంలో మహిళలు ఆంగ్లంపై పట్టు సాధించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఇంజనీరింగ్ విద్యార్థినిలకు అవసరమని, దీని వలన విద్యార్థి దశ తర్వాత ఉద్యోగానికి సిద్ధంగా ఉండవచ్చున్నారు. బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా కళాశాల అందుకు అనుగుణంగా విద్యార్థినిలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. టాస్క్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుజీవ్‌నాయర్ విశేష అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థినిలకు ఉపాధి కల్పన కొరకు టాస్క్ ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఉపాధి కల్పన కొరకు టాస్క్ ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఉపాధి పొందాలంటే పలు సాంకేతిక అంశాలపైన నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. నైపుణ్యం కలవారికి ఉపాధి సులభంగా దొరుకుతుందని సూచించారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. దివ్యాంగుల కొరకు సామాజిక స్పృహతో విద్యార్థినిలు పలు వినూత్నమైన ప్రాజెక్టులను రూపొందించడం సంతోషకరమన్నారు. కళాశాల చైర్మన్ విష్ణురాజు మాట్లాడుతూ కళాశాలలో దివ్యాంగుల కోసం వినూత్నంగా అసిస్టెవ్ టెక్నాలజీపై ప్రయోగశాల కలదని, ఇటువంటి ప్రయోగశాల మరి ఏఇతర కళాశాలలో లేదని స్పష్టం చేశారు. ఈప్రయోగశాలలో దివ్యాంగుల జీవన శైలి మెరుగుపరుచుటకు వివిధ రకాల పరికరాలు రూపొందిస్తారని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ సునీత మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థినిలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తామని తెలిపారు. అందులో భాగమే కేంబ్రిడ్జ్ ఇంగ్లీషు కోర్సు, దివ్యాంగుల కొరకు ప్రయోగశాల అని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాభివృద్ధి కోసం తమ కళాశాల ఎప్పుడు ఆశావహంగా ఉండునని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల టాస్క్ ఇంచార్జ్ డాక్టర్ శారద, గురుస్వామి, ప్రియాకాంత్, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తెలంగాణ నైపుణ్య అకాడమి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారిణి డాక్టర్.శైలజ

హైదరాబాద్ వార్త
Thu, 11 January 2018
epaper.vaartha.com//c/25291678

# విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అవసరం

**మన తెలంగాణ/ బాచుపల్లి :** ఇంజినీరింగ్ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం ఎంతో అవసరమని, ఈ నైపుణ్యం తో భవిష్యత్‌లో ఉద్యోగం సులభంగా పొందవచ్చని తెలంగాణ నైపుణ్య అకాడమి అధికారి, ఓఎస్‌డి డాక్టర్ శైలజ అన్నారు. బుధవారం బాచుపల్లిలోని బివిఆర్‌ఐ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో దివ్యాంగుల దినోత్సవం, బిజినెస్ ఇంగ్లీష్ కేమ్‌బ్రిడ్జి సర్టిపికేట్ల ప్రధానోత్సవానికి ఆమెతో పాటు టాస్క్ సీఈఓ సుజీవ్‌నాయర్‌లు పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బివిఆర్‌ఐటి హైదరాబాద్ మహిళా కళాశా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిదుతుందని హర్షం వ్యక్తం చేశారు. సుజీవ్‌నాయర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాస్క్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఉపాధి పొందేందుకు పలు సాంకేతిక అంశాలపై నైపుణ్యం కలిగి ఉండాలన్నారు.కళాశాల చైర్మన్ కె.వి.విష్ణురాజు మాట్లాడుతూ ఏ ఇతర కళాశాలలో లేని విధంగా వికలాంగుల కోసం తమ కళాశాలలో అసిస్టివ్ టెక్నాలజీపై ప్రయోగశాల ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎన్ .సునీత, టాస్క్ ఇన్‌చార్జి డాక్టర్ శారద, దివ్యాంగుల సహాయ ప్రయోగశాల నిర్వాహకులు గురుస్వామి, ప్రియాకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికేట్లను అందజేస్తున్న దృశ్యం

# ఆంగ్లంపై మహిళా గ్రాడ్యుయేట్లు పట్టు సాధించాలి




సమావేశంలో మాట్లాడుతున్న శైలజ



దివ్యాంగుల కోసం పరికరాలను తయారు చేసిన విద్యార్థులు

కుత్బుల్లాపూర్, జనవరి 10, మనం న్యూస్ : ఆంగ్లంపై మహిళా గ్రాడ్యుయేట్లు పట్టు సాధించాలని తెలంగాణ నైపుణ్య అకాడమీ(టాస్క్) ఓఎస్‌డి డా.శైలజ పేర్కొన్నారు. బాచుపల్లి బివిఆర్‌ఐటి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం దివ్యాంగుల దినోత్సవం, బిజినెస్ ఇంగ్లీష్ కేంబ్రిడ్జ్ (బెక్) సర్టిఫికెట్ బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథి గా హాజరై విదార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచం ఒక కుగ్రామంగా మారుతున్న తరుణంలో మహిళలు పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఇంగ్లీష్‌లో రాణించాలని సూచించారు. సాంకేతిక నైపుణ్యం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో ముఖ్యమని, విద్యార్థి దశ అనంతరం ఉద్యోగ అన్వేషణలో ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. టాస్క్ సీఈఓ సుజీర్‌నాయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల ఉపాధి కల్పనకు టాస్క్ విభాగాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదివిన చదువులకు సమానంగా ఉద్యోగాలు పొందాలంటే విద్యార్థి దశలో తగిన సాంకేతిక నైపుణ్యాలను, సృజనాత్మకతను కలిగి ఉండాలని సూచించారు. నైపుణ్యం గల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు సులభంగా లభిస్తాయని అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు బివిఆర్ ఐటి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను చూసి ఆయ న అభినందించారు. కార్యక్రమంలో బివిర్‌ఐటి కళాశాల ఛైర్మన్ కె.వి.విష్ణురాజు మాట్లాడుతూ బివిఆర్‌ఐటి కళాశాలలో అసిస్టివ్ టెక్నాలజీపై ప్రయోగశాల ఉందని మరే ఇతర కళాశాలలో ఇలాంటి సదుపాయం లేదని అన్నారు. ఈ ప్రయోగశాల ద్వారా దివ్యాంగుల జీవనశైలిని మెరుగు పర్చటానికి వివిధ రకాల పరికరాలను విద్యార్థినులు రూపొందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల టాస్క్ ఇన్‌ఛార్జ్ శారధ, దివ్యాంగుల సహాయ ప్రయోగశాల నిర్వాహకులు గురుస్వామి, ప్రియాకాంత్ పాల్గొన్నారు.